విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

వంటలను పరిశీలిస్తున్న జిల్లా ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారిణి డాక్టర్ శిరీష

బాన్సువాడ టౌన్, నవంబర్ 28 : విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని జిల్లా ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారిణి శిరీష అన్నారు. బాన్సువాడ పట్టణ పరిధిలోని పలు ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లను గురువారం సంబంధిత అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సీహెచ్ వో దయానంద్, హెచ్ఈవోఎస్ అధికారులు సుధాకర్, సిద్ధిరాములు, హాస్టళ్ల ఇన్‌చార్జిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'మాలల సింహ గర్జన'ను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

బాన్సువాడ టౌన్, నవంబర్ 28 : హైదరాబాద్‌లో డిసెంబర్ 1న నిర్వహించనున్న మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని బాన్సువాడ మండలం దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మండలం పరిధిలోని పలు గ్రామాల దళిత సంఘాల నాయకులు పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో మాలలు తరలివచ్చి మాలల బలాన్ని, ఐక్యతను చాటి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు బంగారు మైసయ్య, బాన్సువాడ మాజీ ఏఎంసీ మాజీ చైర్మన్ నర్సింహులు, దళిత సంఘాల నాయకులు మన్నె సాయిలు, ప్రశాంత్, గైని రవి, శివ్వయ్య, సాయిలు, సురేశ్, పోతురాజు సాయులు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పురస్కారాలకు నామినేషన్లు స్వీకరణ

కామారెడ్డి, నవంబర్ 28 : క్రిస్మస్ సంబురాల్లో భాగంగా సామాజిక, విద్యా, వైద్య, సాహిత్యం, కళలు, క్రీడా రంగాల్లో ఉత్తమ సేవ, ప్రతిభ కనబరిచిన క్రైస్తవ వ్యక్తులను నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 ఏండ్లు పైబడి ఉత్తమ సేవ, ప్రతిభ కనబర్చిన వ్యక్తులు, సంస్థల నుంచి నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. నామినేషన్ ఫారాలను మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ ఫైనాన్స్ కార్పొరేషన్ హైదరాబాద్‌లో ఉన్న కార్యాలయం నుంచి వ్యక్తిగతంగా గాని, www.tscmfc.in వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. పూర్తి చేసిన నామినేషన్లు కామారెడ్డి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయం రూం నంబర్ 222లో డిసెంబర్ 5వ తేదీ వరకు పంపాలని సూచించారు. మరిన్ని వివరాలకు 040-23391067 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ధాన్యం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, నవంబర్ 28 : కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ విక్టర్‌తో కలిసి ధాన్యం కొనుగోళ్లు, ట్యాబ్ ఎంట్రీ, రైతులకు చెల్లింపు అంశాలపై కలెక్టర్ పౌరసరఫరాల అధికారులతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని కాంటా చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల బ్యాంక్ ఖాతాలు, తదితర వివరాలను ట్యాబ్‌ల్లో ఎంట్రీ చేయాలని చెప్పారు. ఆన్‌లైన్‌లో ట్యాబ్ ఎంట్రీలు చేసిన తర్వాత రైతులకు చెల్లింపులు చేపట్టనున్నట్లు వివరించారు.

సర్వే డేటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా వేగవంతంగా నిర్వహించేలా మానిటరింగ్ చేయాలని చెప్పారు. కామారెడ్డి మున్సిపల్ డేటా ఎంట్రీకి అవసరమైన కంప్యూటర్ ఆపరేటర్లను ఎక్కువగా నియమించుకోవాలని సూచించారు. సర్వేలో సేకరించిన సమాచారం ఫారాలను భద్రపరచాలని తెలిపారు. మండల స్థాయిలోని డేటా ఎంట్రీ కూడా వేగవంతం చేయాలని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సీపీవో రాజారాం, కామారెడ్డి మున్సిపల్ డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే వర్ధంతి

మాచారెడ్డిలో నివాళులర్పిస్తున్న నాయకులు

మాచారెడ్డి/నస్రుల్లాబాద్, నవంబర్ 28 : మాచారెడ్డి మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని గురువారం నిర్వహించారు.ఈసందర్భంగా పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాంచంద్రం, పోదర్ల రవి, రావుల ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, లక్ష్మణ్, నారాయణ, సురేశ్, పరశురాం తదితరులు పాల్గొన్నారు. బీర్కూర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర పాఠశాలలో జ్యోతిబాపూలే వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో..

'దీక్షా దివస్'ను విజయవంతం చేయాలి

మాచారెడ్డి/ఎల్లారెడ్డి రూరల్/రామారెడ్డి, నవంబర్ 28 : జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మాచారెడ్డి మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం, ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, రామారెడ్డి మండల అధ్యక్షుడు రంగు రవీందర్‌గౌడ్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. జిల్లా కేంద్రంలోని సత్యగార్డెన్స్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ప్రోగ్రాం ఇన్‌చార్జి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సురేందర్ పాల్గొననున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీశ్‌కుమార్, నాయకులు నాగం సురేందర్, పాల్దె నారాయణ, పడమటి దయాకర్ ఉన్నారు.

నారుపోసే పనుల్లో రైతులు బిజీబిజీ

నారుమడిలో వడ్లను చల్లుతున్న రైతులు

బాన్సువాడ, నవంబర్ 28 : బాన్సువాడ నియోజకవర్గంలో వానకాలం వరికోతలు ముగిశాయి. పండించిన ధాన్యం కొనుగోళ్లు దాదాపు పూర్తయ్యాయి. ప్రస్తుతం రైతులు యాసంగి సీజన్‌లో నారుమడులు వేసేందుకు పంటపొలాల వద్ద పనులను చక్కబెడుతున్నారు. నారుమడులు వేసుకొని యాసంగికి సిద్ధమవుతున్నారు. రైతుల కోరిక మేరకు నిజాంసాగర్ నుంచి సాగునీటిని నారు మడులు వేసుకునేందుకు విడుదల చేశారు. నవంబర్‌లో నారుమడులు వేస్తే డిసెంబర్ చివరికల్లా వరినారు పెరిగి నాట్లు వేస్తామని, పంట 120 రోజుల్లో చేతికి వస్తుందని, వేసవిప్రారంభంలో కురిసే వడగండ్ల వానల నుంచి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు రైతులు చెబుతున్నారు.

రుణాలు చెల్లించని సంఘాలపై చర్యలు

నాగిరెడ్డిపేట, నవంబర్ 28 : బ్యాంకు నుంచి రుణాలు పొంది తిరిగి సక్రమంగా చెల్లించని మహిళా సంఘాలపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ డీఆర్డీవో మురళీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులు ఆదాయ కార్యక్రమాలు చేపట్టేలా వారిని చైతన్యపరచాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు లింకేజీ డీపీఎం రవీందర్‌రావు, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ కిరణ్, ఏపీఎం జగదీశ్, సీసీలు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు అందజేత

విద్యార్థులకు సైకిళ్లు అందజేసిన సభ్యులు

కామారెడ్డి, నవంబర్ 28 : జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్‌లో గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినులు ఐదుగురికి సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ ఇందుప్రియ హాజరై మాట్లాడారు. రోటరీ క్లబ్ వారు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రాజనరసింహారెడ్డి, ప్రతినిధులు శంకర్, నాగభూషణం, సత్యం, సుధాకర్ రావు, వెంకటరమణ, బాపురెడ్డి, సం తోష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

అక్రమ మొరం తవ్వకాల అడ్డగింత

నస్రుల్లాబాద్, నవంబర్ 28 : నస్రుల్లాబాద్ మండలం బొప్పాస్ పల్లి గ్రామ శివారులోని అటవీ భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్నారన్న సమాచారం మేరకు ఫారెస్టు అధికారులు గురువారం ఘటనా స్థలానికి చేరుకున్నారు. జేసీబీని తీసుకుని బాన్సువాడ ఫారెస్టు కార్యాలయానికి వెళ్తున్న సమయం లో నస్రుల్లాబాద్ చెక్‌పోస్టు వద్ద బొప్పాస్‌పల్లి గ్రామస్తులు వారిని అడ్డుకొని వాగ్వాదానికి దిగారు. అధికారుల ఆదేశాల మేరకే తాము పనులు చేస్తున్నామన్నా రు. దీంతో రైతులు ఫారెస్టు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు జోక్యం చేసుకుని చర్యలు చేపడతామని తెలుపడంతో గొడవ సద్దుమనిగింది. జేసీబీని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ దాడుల్లో ఫారె స్టు సెక్షన్ అధికారి నరేశ్, బీట్ ఆఫీసర్ రమాకాంత్ ఉన్నారు.

బీర్కూర్‌లో చలి తీవ్రతకు వృద్ధుడు మృతి

నస్రుల్లాబాద్, నవంబర్ 28 : బీర్కూర్‌కు చెందిన చిప్ప రాములు (60) చలి తీవ్రతకు గురువారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడి భార్య కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందింది. రాములు గ్రామంలో భిక్షాటన చేస్తూ జీవనం కొనసాగిస్తు బస్టాండులో ఉండేవాడని తెలిపారు.

రేపటిలోగా ఆన్‌లైన్ నమోదు పూర్తి



మాగి గ్రామాన్ని సందర్శించిన బాన్సువాడ డీఎల్పీవో నాగరాజు

నిజాంసాగర్, నవంబర్ 28 : సమగ్ర సర్వే డాటా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ డివిజన్ వ్యాప్తంగా కినసాగుతున్నదని, నెలాఖరులోగా పూర్తి చేయాలని, ప్రతి అంశం జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేయాలని ఆపరేటర్లకు సూచించామని బాన్సువాడ డీఎల్పీవో నాగరాజు అన్నారు. గురువారం మండలంలోని మాగి గ్రామాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. మాగి గ్రామంలో రాజం గంగారాం అనే వ్యక్తి గ్రామ కంఠం భూమిని ఆక్రమించుకున్నారని గ్రామానికి చెందిన వ్యక్తులు ఫిర్యాదు చేయడంతో ఆ భూమిని పరిశీలించడానికి వచ్చామన్నారు. రాజం గంగారాం వాళ్ల తాతల కాలం నుంచి ఆ స్థలం కబ్జాలో ఉన్నారని తెలిపారు. ఆ విషయమై విచారణ జరిపి నివేదిక ఉన్నతాధికారులకు అందజేసేందుకు గ్రామానికి వచ్చానన్నారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారిని అనిత ఉన్నారు.

ఆన్‌లైన్ నమోదు పరిశీలన ..

బిచ్కుంద, నవంబర్ 28 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్ లైన్‌లో నమోదు చేస్తున్న ప్రక్రియను గురువారం ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

రుద్రారం నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 28: మండలంలోని రుద్రారం నర్సరీని ఎంపీడీవో ప్రకాశ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 31 గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీల్లో 4వేల బ్యాగు ఫిల్లింగ్ టార్కెట్ ఇచ్చారన్నారు. డిసెంబర్ మొదటి వారం వరకు బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేస్తామని, ఫిల్లింగ్‌లో మట్టితో పాటు పశువుల ఎరువును తగినంత పరిమాణంలో కలిపి నింపినట్లు ఆయన తెలిపారు. ఐకేపీ ఏపీవో వినోద్ తదితరులున్నారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

రామారెడ్డి, నవంబర్ 28 : పోక్సో చట్టం కింద ఓ యువకుడిపై కేసు నమోదైంది. రామారెడ్డి ఎస్సై నరేశ్ తెలిపిన ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మర్కంటి రాజుకుమార్ అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను ఏడాదిగా ప్రేమిస్తున్న, పెండ్లి చేసుకుంటానని చెప్పి శారీరకంగా వాడుకున్నాడు. ఇప్పుడు సంబంధం లేదని, పెండ్లి చెసుకోనని మోసగించాడని బాలిక ఫిర్యాదు మేరకు బుధవారం రాత్రి కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు . కామారెడ్డి రూరల్ సీఐ రామన్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

పాస్‌పోర్ట్ పోయినది

★I, DYAVATHI RAJ KUMAR S/o. DYAVATHI CHINNAIAH, H.No.4-72, పడిగల్, మం||వేల్పూర్, జి|| నిజామాబాద్ నా పాస్‌పోర్ట్ నెం. G5488997 బైక్‌పై పడిగల్ నుండి వేల్పూర్‌కు వెళ్ళుచుండగా పోయినది. దొరికినవారు సం|| సెల్:96662 00666

NTZ-338225

CHANGE OF NAME

★I, NARMADA.J After Marriage Changed my Surname/Name as DYAVATHI VARSHINI W/o. DYAVATHI RAJKUMAR, H.No.4-72, Padgal, Mdl: Velpoor, Dist. Nzb.

NTZ-338227

PLOT FOR SALE

★డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.

NT-326605

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

'కేసీఆర్' చాలా బాగుంది : మాజీ ఎమ్మెల్యే

రాంప్రతాప్ టాకీస్ ముందు బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే సురేందర్

నాగిరెడ్డిపేట, నవంబర్ 28 : కేసీఆర్ సినిమా చాలా బాగుందని మాజీ ఎమ్మెల్యే సురేందర్ అన్నారు. మండల కేంద్రం గోపాల్‌పేటలోని రాంప్రతాప్ టాకీస్‌లో గురువారం రిలీజ్ చేసిన కేసీఆర్ సినిమాను మాజీ ఎమ్మెల్యే సురేందర్, బీఆర్ఎస్ శ్రేణులు తిలకించారు. సురేందర్ తన సొంత డబ్బులతో సినిమాను ప్రదర్శింప చేశారు. సినిమాలో కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడి తెచ్చిన తెలంగాణపై నటుడు రాకేశ్ చెప్పిన డైలాగ్‌లకు కార్యకర్తలు చేసిన జై కేసీఆర్ నినాదాలతో టాకీస్ దద్దరిల్లింది. సినిమా ముగిసిన అనంతరం సురేందర్ విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ గాంధీ కేసీఆర్ తాను కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ముఖ్యమంత్రిగా ఏ స్థాయికి తీసుకెళ్లాడో.. నిర్మాత కళ్లకు గట్టినట్లు చూపించారన్నారు. చిన్ననాటి నుంచి తన పేరును కేసీఆర్‌గా మార్చుకొని, కేసీఆర్‌ను దైవంగా మార్చుకున్న యువకుడి పాత్ర చాలా బాగుందని, తెలంగాణలో ప్రతి గ్రామం, ప్రతి తండా కేసీఆర్‌ను యాది చేసుకొనేలా ఉందన్నారు. నాయకులు ప్రతాప్‌రెడ్డి, కపిల్‌రెడ్డి, సిద్ధయ్య, ఇమ్రాన్, శ్రీనివాస్, రవికుమార్, మల్లేశం, నాగేశ్వర్‌రెడ్డి, నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి, లింగంపేట మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులున్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీవో, తహసీల్దార్

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 28 : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన విద్యను అందించాలని తహసీల్దార్ దశరథ్ సూచించారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను తహసీల్దార్, ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటలకు పరిశీలించి విద్యార్థులతో భోజనం చేశారు. మెనూ అమలు చేస్తున్నారా అని ప్రిన్సిపాల్ సునీతను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి..

పెద్ద కొడప్‌గల్ : పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో ప్రవీణ్ కుమార్ సూచించారు. మండలంలోని కాస్లాబాద్, పోచారం తండా పాఠశాలలను గురువారం ఆయన సందర్శించి పాఠశాలకు సంబంధించిన రికార్డులు, మధ్యాహ్న భోజన్నాని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారు నేర్చుకుంటున్న విద్య గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌ను సందర్శించిన సబ్ కలెక్టర్

నిజాంసాగర్, నవంబర్ 28 : మండలంలోని కోమలంచ గ్రామ వద్ద మార్కెట్‌ను గురువారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సందర్శిం చారు. మార్కెట్ నిర్వాహకులతో మాట్లాడుతూ..మార్కెట్‌లో కాంటాలు సక్రమంగా నడుస్తున్నాయా, డాటా ఎంట్రీ, లారీల కొరత తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమెవెంట తహసీల్దార్ సవాయి సింగ్, ఏవో నవ్య, ఏఈవో మధుసూదన్, మార్కెట్ నిర్వాహకులు శ్రీను, వాహిద్, రైతులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై

లింగంపేట, నవంబర్ 28: లింగంపేట ఎస్సైగా సుధాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై పబ్బ అరుణ్‌కుమార్ ఈ నెల 14న పదివేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. అప్పటి నుంచి ఎస్సై పోస్టు ఖాళీగా ఉంది. జిల్లాలోని నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన సుధాకర్‌ను లింగంపేటకు బదిలీ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే

నాగిరెడ్డిపేట, నవంబర్ : మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గూండ్ల దుర్గేశ్‌కు రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును గురువారం మాజీ ఎమ్మెల్యే సురేందర్ అందజేశారు. బీఆర్ఎస్ కార్యకర్త అయిన రాజయ్య చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు చెప్పారు. కాగా ఆయనకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో.. బీఆర్ఎస్ పార్టీ తరపున రూ.2 లక్షల చెక్కును మంజూరు చేసినట్లు చెప్పారు. బీఆర్ఎస్ ఎప్పుడూ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలో ఇటీవల పిడుగు పాటుకు గురై మృతి చెందిన మంద వెంకటేశ్ తండ్రి నాగభూషణం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధయ్య, డీసీసీబీ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, సాయిలు, యాదగిరి తదితరులు ఉన్నారు.

ఉరేసుకొని గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

నిజాంసాగర్, నవంబర్ 28 : మండలంలోని బంజపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వ్యక్తి వయసు (30) ఏళ్లు ఉంటాయని, చామన ఛాయ రంగు, తెలుపు రంగు ఫుల్ చేతి టీషర్ట్ ధరించి ఉన్నాడని ఆయన వివరించారు. మృత దేహాన్ని ఎవరైనా గుర్తు పడితే నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ 8712686172, 8712686170 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

బాల్య వివాహాల నిరోధానికి కృషి చేయాలి

లింగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

లింగంపేట/ఎల్లారెడ్డి రూరల్/ భిక్కనూరు, నవంబర్ 28: గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాల నిరోధానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి హిమబిందు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం బాల్య వివాహ ల నిరోధంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని,శారీరక సమస్యల కారణంగా రక్తహీనత ఏర్పడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

బాల్యవివాహాల నిరోధంపై ప్రతిజ్ఞ ..

సమాజంలో బాల్యవివాహాలను అరికట్టడంలో చురుగ్గా ఉంటానని, మత్తమాల ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ శరత్‌కుమార్ గురువారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యవివాహాలతో కలిగే నష్టాలను ప్రజలకు తెలియజెప్పాలన్నారు. ఇంట్లో గాని, చుట్టుపక్కల గాని బాల్యవివాహాలు కాకుండా చూసుకోవాలన్నారు. బాల్యవివాహాలు జరిగితే 1098 చైల్డ్ లైన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. భిక్కనూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పల్లె దవాఖాన లో బాల్య వివాహాలను అరికడతామని, బాల్య వివాహంతో కలిగే నష్టాల గురించి వివరించారు. కా ర్యక్రమంలో వైద్యురాలు దివ్య రాజమణి, సూపర్‌వైజర్, సిబ్బంది వనశ్రీ, హరిత, మాధవి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమ నూతన భవనంలో పూజలు

మద్దికుంట బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన వృద్ధాశ్రమ భవనంలో యజ్ఞం చేస్తున్న పూజారులు

రామారెడ్డి నవంబర్ 28 : మండలంలోని మద్దికుంట శివారులో వెలసిన స్వయంభూ శ్రీ బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో కొన్నేండ్ల క్రితం ఏర్పాటైన వృద్ధాశ్రమానికి దాతలు చిటిమెళ్లి పద్మ-జగదీశ్వర్, తంకరి కమల-రాజయ్య దంపతుల కుటుంబాలు కలిసి వృద్ధుల కోసం నూతన భవనం నిర్మించారు. ఆ భవనంలో గురువారం పూజారులు యజ్ఞం, ప్రత్యేక పూజలు నిర్వహించి వృద్ధులకు వసతి కల్పించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు ప్రభుస్వామి, గణేశ్, దిలీప్, బాలు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయానికి రూ. 2.11 లక్షల విరాళం

లింగంపేట, నవంబర్ 28: మండల కేంద్రంలోని మత్తడి పోచమ్మ ఆలయానికి కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్‌గౌడ్ 2.11 లక్షల రూపాయల విరాళం అందించారు. మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం ఆలయ కమిటీ సభ్యులు విరాళాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సంపత్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఐలాపూర్ గ్రామానికి చెందిన పలువురు కూడా అందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో, డీఎండబ్ల్యూవో

లింగంపేట, నవంబర్ 28: మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరాములు గురువారం తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో రాహుల్ (10వ తరగతి), అబ్దుల్ రెహమాన్ (9వ తరగతి), ముఖేశ్ (8వతరగతి) ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. అక్కడా ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వెల్లడించారు. విద్యార్థులకు డీఈవో రాజు ప్రశంసా పత్రాలు అందించినట్లు తెలిపారు.

జిల్లా స్థాయి పోటీల్లో మల్లూర్ విద్యార్థుల ప్రతిభ..

నిజాంసాగర్, నవంబర్ 28 : జనవిజ్ఞాన వేదిక కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో దేవునిపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో మండలంలోని మల్లూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. విద్యార్థులు వి. అంజనా సౌమ్య (10వ తరగతి), డి. భావన (9వ తరగతి), బి. మీనాక్షి (8వ తరగతి)లకు డీఈవో రాజు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఎంఈవో తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 28 : జుక్కల్ మండలంలోని కౌలాస్ చౌరస్తా సమీపంలో సంగారెడ్డి- నాందేడ్,అకోలా జాతీయ రహదారి 161పై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బిచ్కుంద మండలం పెద్ద తక్కడ్‌పల్లి గ్రామానికి చెందిన మేకల వంశీ(24), మేకల కార్తీక్ (27) ఇద్దరూ బైక్‌పై జుక్కల్ చౌరస్తాలో ఉన్న తన సొంత చేను శనగ పంటను చూసుకొని తిరిగి ఇంటికి వస్తుండగా కౌలాస్ చౌరస్తా సమీపంలోని జాతీయ రహదారి 161పై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మద్నూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.